చెంచులకు శాశ్వత గృహాలను నిర్మించాలి

నాగర్‌కర్నూల్, మే 28: జిల్లాలో పీవీటీజీగా గుర్తింపబడిన చెంచులకు ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం ద్వారా వసతులు కల్పించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో పీఎం జన్‌మన్ జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభిమాన్ పథకం ద్వారా చెంచులకు మంజూరైన గృహాల నిర్మాణాలపై ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చెంచు పెంటల్లో గిరిజనులకు గృహాల పనులు, ఇంకా మిగిలిన చెంచులకు గుర్తించాల్సిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలోని ఎనిమిది మండలాల్లోని 88ఆదివాసీ చెంచు పెంటల్లో నివసిస్తున్న 8,772 మంది చెంచులకు ఇప్పటికే మంజూరైన 890 ఇండ్లు నిర్మాణాలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ

గర్భిణులకు మెడికల్‌కిట్లు అందజేస్తున్న మాజీసర్పంచ్ వెంకటేశ్వర్‌రావు

వెల్దండ, మే 28 : తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండాలన్న ఉద్దేశంతో గర్భిణులకు ఉప్పల ట్రస్ట్ ద్వారా మెడికల్ కిట్లు అందజేస్తున్నట్లు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ రాములు అన్నారు. బుధవారం మండలంలోని కొట్ర గ్రామంలో ఉప్పల చారిటబుల్‌ట్రస్టు ద్వారా గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే కడుపులో ఉన్నబిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తాడన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు భూపతిరావు అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, మే 28 : మండలంలోని తర్నికల్ తండాలో బుధవారం ఉప్పల చారిటబుల్ ఆధ్వర్యంలో గర్భిణులకు మెడికల్‌కిట్లను తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు ఆరోగ్యంగా ఉంటే సుఖప్రసవం జరుగుతుందన్నారు. మెడికల్‌కిట్లను పంపిణీ చేయడపై తండావాసులు బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు వెంకటేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సోమ్లా, గూండ్యా, తండావాసులు తదితరులు ఉన్నారు.

ఏఎస్సై వెంకటపతికి సన్మానం

సన్మానంలో పాల్గొన్న మాల సంఘాల బృందం

నాగర్ కర్నూల్ రూరల్, మే 28: జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్లో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏఎస్సైగా ప్రమోషన్ పొందిన తగిలి వెంకటపతికి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఇందులో పలువురు సంఘాల వారు ఆయనను గజమాలలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షత వహించిన కూన గోవర్ధన్ మాట్లాడుతూ.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అంకిత భావంతో పనిచేస్తూ, అధికారుల మన్ననలు పొందుతూ, మంచి పేరు ప్రతిష్టలు సంపాదించిన కానిస్టేబుల్ వెంకటపతికి ఏఎస్సైగా ప్రమోషన్ రావడం గౌరవమైన విషయమన్నారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు గుడిపాటి ప్రభాకర్, కో-శాధికారి కోటేశ్వర్, ముఖ్య సలహాదారులు ప్రన్సిపాల్ కృష్ణయ్య, శోభన్‌బాబు, గడ్డం బాల్‌రాజు, కురుమయ్య, యాదయ్య, మద్దిలేటి, శేషగిరి, సుధాకర్, వెంకటేశ్, పర్వతాలు, సైదులు, నిరంజన్, రాఘవులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడదాం

సీపీఐ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

లింగాల, మే 28 : కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను సీపీఐ మహాసభలో ఎండగడదామని సీపీఐ జిల్లాకౌన్సిల్ సభ్యుడు శివశంకర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని అంబట్‌పల్లిలో సీపీఐ 18వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను గాలికొదిలేసి కాగార్ ఆపరేషన్ మీద ఉన్న శ్రద్ధ నిరుపేదలపై లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై కక్ష్య సాధింపు చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుద్యోగులకు ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపి మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం అర్హులందరికీ రుణాలను అందేవిధంగా చర్యలు చేట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

కార్యక్రమంలో పార్వతమ్మ, గ్రామకార్యదర్శి సాయిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేశ్, ఏఐవైఎఫ్ శివకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' బకాయిలు విడుదల చేయాలి

ఉపాధికూలీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్, మే 28 : ఉపాధి కూలీల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లావుడ్యా దేశ్యానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో ప్రజాసంఘాల నేతలతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాహామీ చట్టపరిరక్షణ కోసం మే30న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను పెద్దసంఖ్యలో కూలీలు హాజరై విజయవంతం చేయాలన్నారు. పట్టణ పేదలకు ఉపాధి అవకాశం కల్పించాలని, రోజుకు రూ. 600 కూలీ పెంచాలన్నారు. ఏడాదిలో 200 రోజులు కూలీలకు పని కల్పించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు, మండల కార్యదర్శి సైదులు, పట్టణ కార్యదర్శి రాములు, హుస్సేన్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

కల్వకుర్తి రూరల్, మే 28 : మండలంలోని జీడిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పంజగుట్ట ఏవో సురేశ్, ఏఈవో కీర్తి బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు త్రివేణి బృందం హాజరవుతున్నారని క్లస్టర్‌తో పాటు పరిసర గ్రామాలప్రజలు అవగాహన సదస్సుకు హాజరై పంటల సాగుకు సంబంధించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ఉప్పునుంతల, మే 28 : ఉపాధిహామీ పథకం చట్ట పరిరక్షణ కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న కలెక్టరేట్ ఎదురుగా నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సంఘం మండల నాయకులు నాగరాజు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఉపాధిహామీ పథకం వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పనిదినాలను 200 రోజులకు పెంచాలని, కూలీ రూ.600 ఇవ్వాలని కోరారు. ఉపాధిహామీ అధికసంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలి

- **కలెక్టర్ బదావత్ సంతోష్**

ఇప్పలపల్లిలో ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న కలెక్టర్

తిమ్మాజిపేట, మే 28 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఇప్పలపల్లిలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రేణుకతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని జూన్ 2వరకు పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ఆవిరర్భావ దినోత్సవం సందర్భంగా గృహప్రవేశం చేసుకోవాలని, ఇందుకోసం పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ పథకంలో ఇసుక ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి నిర్మాణానికి డబ్బులు సరి పోతున్నాయని ఆమె ప్రశ్నించగా, కొంత చేతి నుంచి పెడుతున్నామని తెలిపారు. ఇసుక, ఇటుక, సిమెంట్ ధరలు పెరిగాయన్నారు. దీనిపై స్థానిక తాసీల్దార్‌తో ఆయన మాట్లాడారు. సిమెంట్ ధరలు పెంచిన దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి, గృహనిర్మాణ యాప్‌లో పొందుపరిచే విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మరికల్ గ్రామంలో వరికొను గోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొను గోలు, రవాణాపై సమీక్షించారు. అనంతరం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులనుంచి సేకరణలో వేగం పెంచాలన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసి, 48 గంటల్లో వారి ఖాతాలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లు చివరిదశలో ఉన్నందున అధికారులు అన్నిచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట హౌసింగ్ పీడీ సంగప్ప తాసీల్దార్ రామకృష్ణయ్య, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏపీఎం బాల స్వామి, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

ధాన్యం తరలింపునకు కీలకంగా వ్యవహరించాలి

నాగర్‌కర్నూల్, మే 28: జిల్లాలో చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులు, కొనుగోలు నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా శాఖాధికారులు, మిల్లర్లు, లారీ అసోసియేషన్ సభ్యులు, అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి ధాన్యం కొను గోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కొను గోలు కేంద్రాల్లో ధాన్యం ఎక్కడ కూడా తడవకుండా కేంద్రాల నుంచి మిల్లులకు, గోదాములకు తరలించేందుకు రవాణాకు అవసరమైన లారీలను అధిక మొత్తంలో వినియోగించాలన్నారు. ప్రతికొనుగోలు కేంద్రంలో రైతులకు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా ఉండేలా అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష

నాగర్‌కర్నూల్, మే 28 : రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయడం చేస్తామని కలెక్టర్ సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో బీసీ, ఎస్సీ, మైనార్టీ, ట్రైబర్ కార్పొరేషన్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లపథకాల లబ్ధిదారుల వివరాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం స్కీం ద్వారా దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక రూపొందించి జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సీపీఐ మండల కార్యదర్శిగా అశోక్‌గౌడ్

చారకొండ, మే 28 : సీపీఐ మండల కార్యదర్శిగా ఏసారపు అశోక్‌గౌడ్ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా నేత సీహెచ్ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ప్రజాసమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు.

తుంపరసేద్యంపై శిక్షణ

అమ్రాబాద్, మే 28 : మండలంలోని మాచారం గ్రామంలో పండ్ల తోటల్లో బిందు, తుంపర సేద్యంపై డివిజన్ ఇంచార్జి ఉద్యాన శాఖాధికారి కన్న జగన్ బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిందుసేద్యం యూనిట్‌పై వివిధ పరికరాలను ఉపయోగాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లక్ష్మిప్రసాద్, ఈజీఎస్ ప్రత్యేకాధికారి మల్లికార్జున్ పండ్లతోటల లబ్ధిదారులు పెద్దిరాజు, అలివేలు, సైదులు, మల్లయ్య, పర్వతాలు, మల్లేశ్, రవి డ్రిప్ కంపెనీ ప్రతినిధులు ఆంజనేయులు, గోవర్ధన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలి: సీపీఐ

బిజినేపల్లి, మే 28: నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రమౌలి అన్నారు. బుధవారం మండలంలోని మమ్మాయిపల్లిలో సీపీఐ గ్రామ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కృష్ణోజీ, పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

అచ్చంపేట రూరల్, మే 28 : మండలంలోని పల్కపల్లిగ్రామానికి చెందిన సురేశ్(28) రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై చికిత్సపొందుతై మృతిచెందిన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి అచ్చంపేట నుంచి స్వగ్రామానికి స్కూటీపై తిరుగుప్రయాణంలో రోడ్డుప్రమాదంలో ట్రాక్టర్‌ను ఢీ కొని తీవ్రగాయాలయ్యాయి. బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య భాగ్యలక్ష్మి 7 నెలలు గర్భిణీగా ఉందని, ఓ కూతురు ఉందన్నారు. సురేశ్ అకాలమరణంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం చేసి కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

ప్రతి చిన్నారికి టీకాలు వేయించాలి

- **ఇన్‌చార్జి డీహెచ్ఎంహెచ్‌వో రవికుమార్‌నాయక్**

బిజినేపల్లి, మే 28: అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 16 ఏండ్లలోపు పిల్లలకు ప్రభుత్వం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న అన్నిరకాల ప్రాణాంతక వ్యాధుల నిరోధక టీకాలను వేయాలని జిల్లా ఇన్‌చార్జి వైద్య,ఆరోగ్య శాఖాధికారి రవికుమార్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గంగారంలో పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, గిరిజన తండాల్లో ప్రత్యేకంగా టీకావేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులకు టీకాలు వేయడంతో జరిగే లాభాలను వివరించాలన్నారు. అదేవిధంగా ఇతర టీకాలు కూడా ఏ సమయంలో వేస్తామో అనేది అవగాహన కల్పించాలన్నారు. వ్యాక్సిన్ కోల్డ్‌చైన్‌సిస్టంను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, మేఘనారెడ్డి, తేజస్విని, నీరజకుమార్, కుమార్, యాదగిరి, పాల్గొన్నారు.

గంగారం సబ్‌సెంటర్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి రవికుమార్‌నాయక్

అందుబాటులో జీలుగ విత్తనాలు

సింగిల్‌విండో కార్యాలయంలో నిల్వ ఉన్న జీలుగ బస్తాలు

ఉప్పునుంతల, మే 28 : వ్యవసాయ పరపతి సహకార సంఘం, స్థానిక ఆగ్రో రైతుసేవా కేంద్రాల్లో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి రమేశ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మట్టి పరిపక్వతను పెంపొందించేందుకు, సేంద్రియ పదార్థాల మొత్తాన్ని పెంచేందుకు ఉపయోగపడే జీలుగ విత్తనాలు 40క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగ విత్తనాల వాడకం వల్ల రసాయన ఎరువుల వాడకం 40శాతం తగిస్తుందన్నారు. నేలసారాన్ని మెరుగుపరుస్తూ నీటినిల్వ సామార్థ్యాన్ని పెంచుతుందన్నారు. 30కిలోల బస్తా ధర రూ.4,275 కాగా 50శాతం రైతువాటా రూ.2137. 50 చెల్లించి తమ ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్కు తో విత్తనాలను పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జీలుగ విత్తనాలు పంపిణీ

కొల్లాపూర్ రూరల్, మే 28 : పట్టణంలో ఆగ్రో రైతుసేవాకేంద్రంలో జీలుగ విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. బుధవారం కొల్లాపూర్ సింగిల్ విండో చైర్మన్ కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ.. 30క్వింటాల జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటలో ఉన్నాయన్నారు. కావున రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఏవో మాట్లాడుతూ ఒక బస్త 30 కేజీల ఉంటాయి. జీలుగ వంటి పచ్చి రొట్టె ఎరువులు వేయడంతో నేలసారం పెరగడంతో పాటు యూరియా వాడకాన్ని తగ్గించవచ్చునని ఏవో చిన్న హుస్సేన్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు

అవార్డు అందజేస్తున్న ఉన్నతాధికారులు

అచ్చంపేట రూరల్, మే 28 : అచ్చంపేట (ఎస్సీ గురుకుల పాఠశాల/కళాశాల) ప్రిన్సిపాల్ అంజయ్యకు రాష్ట్రస్థాయిలో 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు లభించినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిలుస్తూ పదోతరగతి, ఇంటర్‌లో వందశాతం ఫలితాలను విద్యార్థులు సాధించడంలో కృషి చేసినందుకు ఈ అవార్డు లభించిందన్నారు.

హైదరాబాద్‌లోని బాబుజగ్జీవన్ రాం భవన్‌లో సీఎం, ఉప ముఖ్యమంత్రి గురుకులాల చీఫ్ సెక్రటరీ అలుగు వర్షిణి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందించారని ఆయన తెలిపారు. తనకు అవార్డు రావడం రెండోసారి ఆయన తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు

ఉప్పునుంతలలో వ్యవసాయ పరపతి సహకార సంఘాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై, ఏవో

- **ఉప్పునుంతల ఎస్సై వెంకట్‌రెడ్డి**

ఉప్పునుంతల, మే 28 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట్‌రెడ్డి, ఏవో రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎరువులు, విత్తనాల దుకాణాలను వారు తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఈవో రవీందర్‌రావు, డీలర్లు యాదయ్య పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, మే 28 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో తనుజరాజు, ఎస్సై శంషొద్దీన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, మే 28 : మండలంలోని ఆగ్రో రైతుసేవా కేంద్రాన్ని, ఆంజనేయస్వామి ట్రేడర్స్‌ను బుధవారం ఎస్సై కృష్ణదేవతో కలిసి మండల వ్యవసాయ అధికారి దీప్తి టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల సబ్‌ఇన్‌స్పెక్టర్ కృష్ణ దేవ, ఏఈవో తదితరలు పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, మే 28 : మండలంలోని రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏవో నరేశ్ అన్నారు. బుధవారం మండలంలోని ఫర్టీ లైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువులు తీసుకున్న వారు రశీదులను తీసుకోవాలన్నారు.

పదరలో..

అమ్రాబాద్, మే 28 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో ఫర్టిలైజర్ దుకాణాలను సీఐ శంకర్‌నాయక్ వ్యవసాయ అధికారులు మహేశ్‌రెడ్డి, అశ్వినిలతో కలిసి బుధవారం తనిఖీ చేశారు.కార్యక్రమంలో పదర ఎస్సై సద్దాం, అమ్రాబాద్ ఎస్సై రజిత సిబ్బంది పాల్గొన్నారు.

ఆగ్రో రైతుసేవా కేంద్రం తనిఖీ

కొల్లాపూర్ రూరల్, మే 28 : పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఆగ్రో రైతుసేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్, సీఐ మహేశ్, ఎస్ఐ హృషికేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. అలాగే స్టాక్‌రిజిస్టర్లు తనిఖీ చేశారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, మే 28 : వ్యవసాయశాఖ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా బుధవారం పట్టణంలోని అన్నదాత, ఓం సాయిరాం, సంతోష్ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి సరుకుల నిల్వ, అమ్మకం అయిన ఎరువు, పురుగలమందు దుకాణాలతో పాటు పలురికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కృష్ణయ్య, ట్రైనీ ఎస్సై మనోహర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో ఆగ్రోరైతుసేవా కేంద్రం తనిఖీ చేస్తున్న అధికారులు

అచ్చంపేటలో తనిఖీ చేస్తున్నఅధికారులు

పదరలో తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజల మనస్సు మరల్చేందుకే నోటీసులు

వంగూరు మే 28:ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజల మనస్సు మరల్చేందుకే ప్రతిపక్ష నేత,బీఆర్ఎస్ ఆధినేత కేసీఆర్,మాజీ మంత్రులకు కాళేశ్వరం పేరుతో ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గణేష్‌రావ్,రాజేందర్‌రెడ్డి బుధవారం ఓక ప్రకటనలో మండిపడ్డారు.లక్షల ఎకరాలకు సాగునీరు అందించి రైతులకు ఎంతో మేలు చేసే ప్రాజెక్టులు నిర్మిస్తే అందులో అవినీతి జరిగిందని ఓ కమిషన్ వేసి వారిని బదలాం చేయాలనుకోవడం మూర్ఖత్వం తప్పా మరోటి లేదన్నారు. కాళేశ్వరం ఎత్తి పోతలతో నేడు ఎంతో మంది రైతులు పంటలు పండించుకుని సంతోషంగా వున్నారన్నారు.కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా కుటిల రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని కుయుక్తులకు పాల్పడినా తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్న విషయాన్ని మరువొద్దన్నారు. రాబోయే కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు పేర్కొన్నారు.

పట్టుబడిన వాహనాలకు వేలం

కల్వకుర్తి, మే 28 : కల్వకుర్తి ఎక్సైజ్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర, త్రిచక్ర, ఫోర్‌వీలర్ వాహనాలకు ఈనెల 30న ఉదయం 10గంటలకు కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ వెంకటరెడ్డి చెప్పారు. ఆసక్తి ఉన్న వారు నిర్ణీత ధరావాత్తును చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

సీపీఎం మండల కార్యదర్శిగా రవి

కోడేరు, మే 28 : సీపీఎం మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పొడేండ్ల రవి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మండలంలోని రాజాపుల్ గ్రామంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కాగా పొడేండ్ల రవి కొంతకాలంగా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆయనకు మండల పార్టీ కార్యదర్శి పదవి దక్కడంపై పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

వెల్దండ, మే 28 : బక్రీద్ పండుగ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణాను అరికట్టడాని పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని కొట్ర చెరస్తాలో ఎస్సీ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ కు హైదరాబాద్‌కు మూగజీవాలను